## కథ

ఎర్రటి ఎండ అదరగొడ్తోంది. ఉదయం ఏడు గంటలే అయ్యింది. కిటికీ మీద ఆరేసిన తడి తువ్వాలు ఎండకు ఫెళఫెళ లాడుతోంది. చల్లని నీళ్లు మొహం మ్మీద చల్లుకుంటూ ఆ తుండుతో మొహం అద్దుకుని, భార్య అందించిన నిమ్మరసం అందుకుంటూ

"అబ్బా ఈ ఎండ భరించలేకుండా వున్నాం" అన్నాడు దయానిధి.

"మరే...ఈ ఎండలకి నాకు బీపి పెరిగిపోతోంది బాబూ...అయినా మనకిలా వుండదు. పిల్లలు అల్లాడి పోతున్నారు. "అంది అతని భార్య సరళ. ఆవిడా ఇదే సందన్నట్టు వలపోత మొదలెట్టింది.

ధర్మారావు పూజ ముగించుకుని ముందు గదిలోకి వస్తూనే వదిన గారి మాటలు విన్నాడు.

అవునొదనా మీకే కాదు తిరువనంత పురంలో మాకూ ఎండలు తక్కువే... ఈ ఎండలప్పుడు మీ పిల్లలు మీతో వున్నారు. నయం కదూ! ఏ రొస్టూ వుండదు. నా కూతురు వాళ్లమ్మమ్మ గారింటి నించి రానని ఒకటే గొడవ. కార్తీక్కూ ఈ పల్లెటూళ్లు చిన్నప్పుడు చూసానంటే పట్టుకొచ్చాం" అన్నాడు ఎండకు అస్సో వుస్సో అంటూ.

# మానవ సంబంధాలు

- తమ్మెర రాధిక

"నిజమే చిన బావా, అశుగాడు మాత్రం మీ అమ్మగారు బ్రతికున్న రోజుల్లో ఇక్కడే పెరిగాడా! ఇప్పుడు ఈపదేళ్లు పేరుమీద, ఇటుకేసి రావడం మాత్రం ఈసారే!" మరీ రెండిడ్లీలు పళ్లెంలో పడంగానే లాగిస్తూ అన్నాడు అల్లుడు పరాంకుశం.

గదిలో మంచంమ్మీద పడుకున్న రామారావు గారికి వినపడుతూనే వున్నాయి వాళ్ల మాటలు. తను బైటికి రావడం కోసమే వాళ్లలా



మాట్లాడుకుంటున్నారనీ తెలుసు. చిన్నగా లేచి బైటికొచ్చి వాళ్ల ముందు నుంచే బాత్రూంకెళ్లాడు. ఆయన్ని చూడగానే అంతా నిశ్శబ్దం అయిపోయారు. గదిలోకి తిరిగిపోతూ హాల్లో అందర్నీ చూసాడు. కూతురు విశాలాక్షి కొడుకు అశుతోక్షి ముంబాయిలో ఉద్యోగం చేస్తూ తల్లి, తాతయ్యకు ఒంట్లో బావుండలేదు రమ్మంటే వచ్చాడు. చిన్నప్పుడు తన వెంట పొలాలూ తోటలూ తిరిగేవాడు అనుకున్నాడు రామారావు. పెద్ద కొడుకు దయానిధి పిల్లలు కూడా ఎక్కువ కాలం ఇక్కడే పెరిగాడు. ఇప్పుడు వాళ్లు చదువులూ, ఉద్యోగాల పేరుతో దూరంగా వుంటున్నారు. పిల్లంతా పెద్దవాళ్లు. దయానిధీ అతని భార్యా మాట్రిక్స్‌లో పనిచేస్తున్నారు. రెండో కొడుకు ధర్మారావు బిజినెస్ చేస్తుంటాడు. అతని భార్య ఉద్యోగం చేస్తోంది. ఆడపిల్లని తల్లిగారింట్లో వుంచి, మగపిల్లలిద్దర్ని హాస్టల్స్‌లో ఉంచి చదివిస్తోంది. వాళ్లిద్దరూ ఎప్పుడూ ఇంట్లో వుండరు. ఎవరైనా వస్తున్నారని చెప్తేనే తప్ప లేకపోతే ఇంటికెప్పుడూ పగలంతా తాళం కప్పే! ఇక విశాలాక్షిది వ్యవసాయకుటుంబం. అల్లుడు పరాంకుశం డబ్బు విషయంలో పరమ పిసినారి. వ్యవసాయం చేయిస్తూనే ఊళ్లో చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ పిల్లల్ని చదివిస్తున్నాడు. ఇద్దరు కొడుకులూ ఉద్యోగాలు



చేస్తున్నారు. ఆడపిల్ల చదువుతోంది. ఆశు చదువంతా మామగారి చలువ వల్లే జరిగింది. ఐఐటీలోసీటు వచ్చినప్పుడు అంతత ఫీజులు కట్టలేని పరాంకుశం మొడికేస్తే విశాలాక్షి తండ్రి ముందుకు తీసుకొచ్చింది కొడుకుని. మనవడి చదువు బాధ్యతనంతా అప్పుడు రామారావుగారే చూసుకున్నారు.

మధ్యాహ్నం పన్నెండు గంటలలోపు రామారావు భోజనం రెడీ అయిపోవాలి. అతను తినేవన్నీ పత్యం కూరలే! కోడళ్లద్దరూ వంట గదిలో బిజీగా ఉన్నారు. విశాలమైన వంటగదిలో పప్పుడబ్బాలూ, ఉప్పు డబ్బాలూ, విస్తల్ల కట్టలూ, పచ్చళ్ల జాడీలతో అంతా కంగాలి కంగాళిగా వుంది. టిఫిన్ అందరూ తిన్నారు. పని మనిషి సాయంతో తినేసిన పళ్లాలూ గ్లాసులూ బైట వేయించి వంటిల్లు తుడిపించారు. వంటింట్లో వున్నందుకు ఆ కాస్తకే వళ్లంతా తడిసిపోయింది. ఉక్కపోతగా వుంది. వంటింటికెదురుగా పొడవాటి భోజనాల హాలు వుంది. అక్కడ చాప వేసి, కత్తిపీట ముందేసుకుని కూరలు కోయడానికి కూర్చుంది పెద్దకోడలు. పది పన్నెండు మందికి వంట చేయాలిప్పుడు. వారం రోజుల్నించి ఇదే తంతు. సెలవల వంకతో వచ్చారే గానీ, వంట మనిషి లేక అందరికీ విసుగ్గానే వుంది పని వల్ల. అల్లుడు ఫరాంకుశం తనకు గుత్తి వంకాయ కూర కావాలన్నాడు. దయానిధి భార్యతో చెప్పాడు.

"దొడ్లో పచ్చిడి మామిడి చెట్టు కాయలు తెంపించి ముక్కల పచ్చడీ, మామిడి కాయ పప్పు చెయ్యమన్నాడు. ధర్మారావు అది చూసి వదిన గారితో ఆచేత్తోనే ఇంకో రెండు కాయలు పులిహోర చెయ్యమన్నాడు. రామారావుగార్కి మాత్రం పత్యం వంటే పొట్లకాయ కూరా, పాలకూర కూరా, టొమాటో చారూనూ. చాపమీద కూర్చుని రెండో కోడలు కాయగూరలు ఏమేం ఉన్నాయో తరగడానికని చూస్తూకడిగిస్తోంది తోటి కోడలికి.

భోజనం తయారుచేసి బల్లమీద సర్దేసి చెమటలు కక్కుతూ. ఎండవేడికి వడగాలికి సొక్కిపోయి ఆడబిడ్డతో చెప్పి గదిలోకి పోయి పడుకున్నారు.

వంట చేసి కోడళ్లిద్దరూ గదిలోకి వెళ్లి పడుకోగానే విశాలాక్షికి వంటరి తనంగా అన్పించింది. వదిన లిద్దరూ తండ్రి గురించే మాట్లాడుకుంటున్నారని ఆమె అనుమానం. తల్లి చనిపోయి ఇరవయ్యేళ్లు అయినా ఎప్పుడూ రాని సమస్య ఇప్పుడు వచ్చి పడింది. కాన్పులకు తండ్రే తీసుకొచ్చి పురుడు పోయించాడు తనకు. ఆ వూళ్లోనే వుంటున్న బాబాయిలూ, పిన్నులూ, ఆ కాస్త పురుడు పని అయి పోయిందనిపించే వాళ్లు. బారసాలల వరకు వదినలూ, అన్నయ్యలూ పూనుకొని ఘనంగానే చేసారు. ఎప్పుడు ఎవరు రమ్మన్నా తండ్రి ఇల్లు విడిచి ఎక్కడికీ పోలేదు కోడళ్లు నొచ్చుకున్నా, కొడుకులు కోపగించుకున్నా మనవళ్లు బ్రతిమిలాడినా ససేమిరా అనేవాడు. ఇహ లాభం లేదనుకుని సెలవలు వస్తే అందరూ కూడబలుక్కుని వచ్చి పదిరోజులు వుండిపోయేవారు. క్రమంగా అదే అలవాటు అయ్యింది అందరికీని. ఈ మధ్య వంట్లోబాగుండక పోవడం మూలాన తోడుగా ఒకతన్ని మాట్లాడి చిన్నాయనలకి అప్పగించి వెళ్లారు. వాడు కొన్నాళ్లుండి వెళ్లాక సీతమ్మని మాట్లాడాడు చిన్నాన్న. ఆవిడే పోయిన సారి వచ్చినప్పుడు తండ్రిని చూసే విధం చూసి అంతా తృప్తి పడ్డారు. ఈ యిల్లూ, వ్యవసాయం స్వయంగా రామారావుగారే చూసుకునే వాడు. ఈ మధ్య కాస్త ఆరోగ్యం కుదిపేసింది. పక్షవాతం వచ్చి ఏడాది పాటు మంచంలో వుండి ఇప్పుడిప్పుడే నడగలుగుతున్నాడు.

అది పెంకుటిల్లయినా బైట ఎండకు ఇంట్లో ఉక్కపోస్తున్నది. కరెంటు లేదు. వసారా వంటిల్లూ మనసాలా దానికటూ ఇటూ రెండు పడగ్గదులూ వున్న పెంకుటిల్లది.

"అమ్మాయ్ భోజనం తయ్యారైందిటే?" తండ్రి హాల్లోకి ఎప్పుడొచ్చాడో ఆమె గమనించనే లేదు.

"రా...నాన్నా..." ఆమె గొంతులోని అసహనాన్ని గమనించినా గమనించనట్టుగానే కుర్చీ జరుపుకు కూర్చుంటూ.

అది పెంకుటిల్లయినా బైట ఎండకు ఇంట్లో ఉక్కపోస్తున్నది. కరెంటు లేదు. వసారా వంటిల్లూ మనసాలా దానికటూ ఇటూ రెండు పడగ్గదులూ వున్న పెంకుటిల్లది. అమ్మాయ్ భోజనం తయ్యారైందిటే? తండ్రి హాల్లోకి ఎప్పుడొచ్చాడో ఆమె గమనించనే లేదు. రా నాన్నా ఆమె గొంతులోని అసహనాన్ని గమనించినా గమనించనట్టుగానే కుర్చీ జరుపుకు కూర్చుంటూ.

పెద్దన్నయ్య పిల్లలూ, ఆశూ ఏరీ? అడిగాడు.

"సీతమ్మ గారింటి కెళ్లారు. విశాలాక్షికి మొహం కదిపోయిందా మాట అంటుంటే.

"అవును కదూ!...నేనే పంపాను...ఇంటి కిరాయి కట్టాలంటే డబ్బు ఇచ్చి పంపాను." అన్నాడు కర్ర పక్కన వుందో లేదో తడువుకుంటూ.

"హు" కంచంలో వడ్డిస్తూ ఉడుక్కుంది. ఇద్దరూ కాసేపు ఏమీ మాట్లాడుకోలేదు.

రెండ్రోజుల్లో వెళ్లాలనుకుంటున్నాం. ఇంటి దగ్గర చిన్నాడు ఏం అవస్థలు పడుతున్నాడో ఏంటో! వండి వార్చే వాళ్లమిక్కడ వుంటిమి" అంది విశాలాక్షి.

వాడికి తిండి బాధేం వుందే? ఏ ఆఫీస్ క్యాంటిన్‌లోనే తినేస్తాడు ఆకలేస్తే"

బావుంది అలా బైటి తిళ్లు తినే మొన్న జ్వరం తెచ్చుకున్నాడు...మాకు మాత్రం నిలువా వున్న ఆస్తులేం వున్నాయి రోగాలకూ రొంపులకూ వెదజల్లడానికి" ఎద్దేవాగా అంది. నవ్వుకున్నాడు రామారావు.

పెళ్లి కావల్సిన పిల్లాడు. ఆరోగ్యం చెడగొట్టుకుంటే పిల్లనెవరిస్తారు రేపు? నవ్వు ఎల్లకాలం వాళ్లతో వుండలేవుగా! నీ భర్త కుటుంబం నీకే నయ్యే, మన వాళ్లల్లోనే పిల్లల్ని చూసి ముడెసెయ్యి నీ కొడుకులిద్దరికీనూ" అన్నాడు.

తండ్రి మాటలకు ఉడుక్కుంది విశాలాక్షి. వారం రోజుల నించీ మూడుకుటుంబాలు సమావేశం కావడానికి కారణం తండ్రి. ఆయన మనసులో మాట ఆనోటా...ఈనోటా విన్నారే కానీ స్వయంగా ఆయన చెప్పలేదు. ఎవరో అన్న మాటలు వాళ్లను ఆందోళనలో ముంచెత్తాయి. తమ మనస్సులో అయిష్టతను ఆయనతో స్పష్టంగా చెప్పలేక పోతున్నారు. ఈ నిశ్శబ్ద యుద్ధం ముగించాలని విశాలాక్షి అంతకు ముందు రోజే నిశ్చయించుకుంది. ఏదో జవాబివ్వబోయేలోగానే బైటకెళ్లిన పిల్లలు వచ్చేసారు. ఎండన పడొచ్చారేమో కూలర్ ముందు

కూర్చుని ససేద తీరుతున్నంతలో

"సీతమ్మ గారుందిగ్రా! రామారావు ప్రశ్నకు ఉత్సాహంగా జవాబు చెప్పాడు అశు. ఉంది తాతయ్యా! ఎంత మర్యాద చూపిందనీ, చల్లని మంచి నీళ్లిచ్చిందీ, భోజనం చేసే వరకు వదల్లేదనుకో. కంది పచ్చడీ టమాటా పప్పు అబ్బో సూపర్.

ఛీ...ఛీ అందరూ వెనక్కి తిరిగి చూసారు. ధర్మారావు చొక్కా దులుపుకుంటున్నట్టుగా. ఏంటి అశూ...ఏంటో తిండి పురాణం మాట్లాడతున్నావు? సీతమ్మ ఇంట్లోనా ఇవ్వాళ నీ తిండి? పెద్ద మామయ్య మాటలకు నేనొక్కడ్నే ఏం కాదులే మావయ్యా, నీ కొడుకులూ షేర్ చేసారుతిండిలో అన్న అశూ మాటలు పట్టించుకోకుండా

"మనమెళ్లి ఆవిడకు డబ్బులివ్వడమేంటి? నెల కాంగానే వచ్చి పట్టికెళ్లాలి. ఈ పదిహేను రోజులూ సెలవు పెట్టింది కదా! అవి కోత పెట్టి ఇచ్చారాలేదా?

"అయినా పనాళ్ల ఇళ్లల్లో భోయనాలు చెయ్యడమేంట్రా అసయ్యింగా!" అన్నాడు దయానిధి.

"పని వాళ్లని ఎందుకనుకోవాలి? ఇన్నాళ్లు ఆమె వండి పెట్టిన భోజనమే తిన్నాను నేను." రామారావు కలుగజేసుకున్నాడు.

"కావొచ్చు నాన్నగారు...వండి పెట్టింది డబ్బులిచ్చాం. అంత వరకే. మనమెళ్లి అక్కడ అప్పనంగా తినిరావడమేంటి? పిల్లల్ని ఎందుకు పంపారు? ఆవిడొచ్చి తీసుకోదా డబ్బులు అవసరముంటే?" దయానిధి చిన్నగానైనా సూటిగా అడిగాడు. అందరి మనస్సులో వున్న సందేహాల్నే అతడు ఎక్కుపెట్టాడు.

"ఇహ నించీ ఆ అవసరం రాదులే." తండ్రి మాటలకు పక్కలో బాంబు పడ్డట్టుగా అదిరిపడ్డారు. ఆ మాటకు ఎన్నో జవాబులు తోచాయి ఎవరి మటుక్కు వాళ్లకు. కూతురు భయపడింది తండ్రి ఎక్కడ తనని ఇక్కడే వుండి పిల్లల్ని ఇంటిదగ్గర వుండమంటాడోనని. భర్త కెలాగూ ఉద్యోగం లేదుకనుక ఆ వ్యవసాయమేదో ఇక్కడే చూసుకోమనడు గదాని.

రెండో కొడుకు ధర్మారావు ఆందోలనలో పడ్డాడు. తండ్రి ఈ ఆస్తులన్నీ అమ్మకానికి పెట్టి తనతోపాటు ఎక్కడ వచ్చేస్తానంటాడో ఏంటోనని. ఆస్తీ అమ్మితే తనకు ఆడపిల్లుంది కనుక ఎక్కువ వాటా ఇస్తాడో ఇవ్వడో? ఒక్క క్షణంలోనే అతని మెదడు కందిరీగల తుట్టె అయ్యింది. పెద్ద కొడుకు దయానిధి భార్యవైపు చూసాడు. వెంటనే ఆవిడ సైగచేసింది ఏమీ మాట్లాడవద్దని.

"సీతమ్మని నేను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను." తాతగారి మాటలు వయసొచ్చిన మనవళ్లకు థ్రిల్లింగ్‌గా అనిపించాయి. "హుర్రే....ర్రే...." అనరచారు హుషారుగా. పెద్దవాళ్లంతా మ్రాన్పడిపోయారు.

"నాకు జబ్బు చేసినప్పుడు మీరంటూ ఎవ్వరూ దగ్గర లేరు. నేనా మంచంలో పడి వున్నాను. మీరు మనిషిని పెట్టిపోయారే కానీ నాల్రోజులు వుండి చూసుకుందాం అని అనుకున్నారా? ఆ పనోడు నా అసహాయతకనిపెట్టి ఇంట్లో సామాన్లు అమ్ముకోవడం, వడ్ల బస్తాలు ఊళ్లో రహస్యంగా ఎరికో వేసి డబ్బు చేసుకోవడం మొదలు పెట్టాడు. అదేమని అడిగి గోలపెడితే నన్ను కొట్టాడు కూడా. నేనింత వరకూ మీ కెవరికీ చెప్పలేదు గానీ. "దుఃఖంతో గొంతు పూడుకు పోతుంటే అన్నాడు రామారావు. పిల్లలంతా "ఆఁ"...అని నోరుతెరిచారు.

చివరకు ఓ రాత్రి చెప్పాపెట్టకుండా అందిన కాడికి నేనిమ్మన్నాని ఊరంతా సొమ్ముచేసుకుని అవతల పడ్డాడు. ఎవరో చూసి మీకు ఫోన్ చేసి మీరొచ్చే వరకు మంచంలో లేవదీసే మనిషి లేక నానా గడ్డి కరిచా. మీ చిన్నాన్నే సీతమ్మని తీసుకొచ్చి పన్లో పెట్టాక, కాస్త కుదుట పడ్డాను. ఏనాడూ విసుక్కో కుండా వండిపెట్టి, టయానికి మందూ మాకూ చూస్తూ పొలంపై వచ్చే ఆదాయం కూడా చిన్నాన్న ముందు అణాపైసల్తో సహాలెక్కచెప్పి బాంకులో వేసి పాస్ బుక్కులు తెచ్చేది. ఇంటికి కావాల్సిన సామాను తెచ్చి బిల్లులు చూయించేది...పోయిన సారి మీరంతా వచ్చినప్పుడు తను కూడా వుంది కదా! ఎలా నడుచుకునేదో మీకందరికీ తెల్సుకదా! ఆ వారం రోజులూ హాయిగా వున్నారా లేదా?" అడిగాడు.

చివరకు ఓ రాత్రి చెప్పాపెట్టకుండా అందిన కాడికి నేనిమ్మన్నాని ఊరంతా సొమ్ముచేసుకుని అవతల పడ్డాడు. ఎవరో చూసి మీకు ఫోన్ చేసి మీరొచ్చే వరకు మంచంలో లేవదీసే మనిషి లేక నానా గడ్డి కరిచా. మీ చిన్నాన్నే సీతమ్మని తీసుకొచ్చి పన్లో పెట్టాక కాస్త కుదుట పడ్డాను. ఏనాడూ విసుక్కో కుండా వండిపెట్టి, టయానికి మందూ మాకూ చూస్తూ పొలంపై వచ్చే ఆదాయం కూడా చిన్నాన్న ముందు అణాపైసల్తో సహాలెక్కచెప్పి బాంకులో వేసి పాస్ బుక్కులు తెచ్చేది.

"అప్పటి పరిస్థితి వేరు. మీకు సపర్యలు చెయ్యడానికి వచ్చింది. ఇప్పుడు కాస్త కోలుకున్నారు కదా! ఇంకామె అవసరం లేదు. మీరు మా అందరి దగ్గరా తలా నాల్రోజులు వుండండి. పంట భూములు అవసరమైతే వుంచుకుందాం, లేకపోతే అమ్మి పారేద్దాం. అదో సమస్య కాదు. "రెండో కొడుకు ధర్మారావు విసురుగా అన్నాడు. మళ్లీ తనే "అయినా పెళ్లి చేసుకోవడమేంటి నాన్నగారూ... మీకు పెళ్లీడు మనవరాలుంది. "వికారంగా మొహం పెట్టి అడిగాడు.

"నిజమే...నాకూ కొన్ని అభిప్రాయాలూ, అనుబం ధాలూ వుంటాయి. నేనుపుట్టి పెరిగిందీ ఈ ఇంట్లోనే...ఈ ఇల్లాతో నాకున్న అనుబంధం కన్న తల్లిలాంటిది. ఇక్కడ తప్ప నేనింకెక్కడా వుండలేను. ఒకసారి మంచాన పడి లేచినవాడిని కనుక నా ఆరోగ్యం ఎప్పుడూ అనుమానమే. పెద్దవాడింటికి పోదామంటే వాళ్లిద్దరూ ఉద్యోగస్తులు ఇంట్లో వుండరు పగలంతా. పిల్లలూ ఉద్యోగాల్లో వుంటారు. రెండో వాడింటికి పోదామంటే వాడు క్యాంపులనీ, ప్రాజెక్టులనీ ఇంటిపట్టున వుండడాయే. కోడలు ఉద్యో గానికి పోతే నాకెట్లా తోస్తుంది. ఎవరి పిల్లలు ఇళ్లల్లో వుండేవారు కాదు, చదువుల పేరుతో హాస్టళ్లల్లో తప్ప. అందుకోసం మీ దగ్గరైనా ఇక్కడైనా నాకు ఒక్కటే. ఇంకా ఇక్కడ మన బంధువులున్నారు నాకు మాట సాయానికి.వాళ్లతో నాకూ కాలక్షేపం అవుతుంది. అన్నాడు రామారావు ఖచ్చితంగా.

'కాలక్షేపం కోసరం పెళ్లి చేసుకోవలసిన అవసరం లేదు' అనుకుంది విశాలాక్షి. ఆమెకిది చీదర వ్యవ హారంగా అనిపించింది. ఎడతగ్గి ఉక్కపోత ఎక్కువైంది. రామారావు చల్లగాలి కోసమని ఇంట్లోంచి బైటికి వచ్చాడు చేతికర్ర తాటించుకుంటూ. రాత్రి వంట వేళ్లకు గేట్లోంచి సీతమ్మ రావడం ఇంట్లో వాళ్లు చూసారు. ఆడవాళ్లు మాత్రం మనసులో రిలీఫ్‌గా ఫీలయ్యారు.

→ తరువాయి 38వ పేజీలో



కోడళ్లు ఎండకూ, ఉబ్బరింతకూ ఇంత మందికి వంట చెయ్యలేకా, ఒడ్డించలేకా వారం రోజుల నించి సతమతం అవుతున్నారు. ప్రొద్దుట పూట మామగారితో కొడుకులు పడ్డ గోల తాత్కాలికంగా మర్చిపోయి ఆమెని చూసి నవ్వారు.

"ఇవ్వాళ మీరు వంటింట్లో తిరుగుతుంటే మాకు ధైర్యంగా వుంది. ఈ చాకిరీ మావల్లకాదు" అన్నారిద్దరూ. వాళ్ల మాటలకు నవ్వింది సీతమ్మ. వంటిల్లంతా ఖంగాళీ ఖంగాళీగా వుంది. మామగా రెళ్లి సాయంకాలం ఆమెని తీసుకొచ్చాడని వాళ్ల కర్థం అయ్యింది. సీతమ్మ నడుం బిగించి వంట రూమంతా గంటల్లో సర్ధేసుకుని కూరలు మందేసుక్కూర్చుంది. వాళ్లతో మాట్లాడుతూనే సాంబారు పెట్టి బంగాళా దుంపల వేపుడూ, నిమ్మకాయలు తెంపి మిరియం చేసింది. అందరూ భోజనాలకు వర సాగ్గా కూర్చుంటే విస్తళ్లు వేసి వడ్డించింది. వాళ్లు తిన్నాక తనుతిని ఇల్లంతా సర్ధేసింది. కోడళ్లూ మనవలూ ఆవిడతో మామూలుగా వున్నా విశాలాక్షికి ఆవిడ్ని చూస్తోంటే పుండుమీద కారం చల్లిన ట్టుగా వుంది. కొడుకులుకూడా తండ్రితో గానీ, ఆమెతో గానీ ఏమీ మాట్లాడలేదు. మౌనంగానే లోపలికెళ్లిపోయారు.

మూడోనాడు తెల్లవారు జామున బాత్రూములో రామారావు కుప్పకూలిపోయాడు. ఛాతిలో విపరీత మైన నొప్పని. అంతా కల్సి ఆయన్ని మంచం మీదికి చేర్చారు. దయానిధి ఆ వూరి డాక్టరికి ఫోన్ చేసి రమ్మనమనగానే ఆయనొచ్చి చూసి, మందులు రాసిచ్చి జాగ్రత్తగా వాడమని సీతమ్మని పిల్చి చెప్తోంటే కొడుకులు మనసులోనే ఆగ్రహపడ్డారు.

"చూడండీ ఈ వయసులో ఆయన ఆరోగ్యం అంత బావుండటం లేదు. ఒక సారి పక్షవాతం ఒచ్చి కోలుకున్నారు, కదూ, అప్పుడో పని వాడుండేవాడు సాంబడని...నాన్నగారి మందులకని నా దగ్గరి కొచ్చేవాడు, నేనిచ్చే మందులు అమ్మి జ్వరం గోలీలూ, లాంటివి మాకు తెలియకుండా పట్టుకు పోయే వాడు. ఎలాగండీ మీరు ఇంతమంది ఉండీ వార్ని పట్టించుకోకపోతే ఎలా?" అంటూ ఆయన చీవాట్లు పెట్టేసరికి అంతా సిగ్గుతో తలొంచుకున్నారు. ఈ పరిస్థితికి మనసులో కోడళ్లు ఆదుర్ధా పడుతున్నారు. ఇంకో రెండు రోజుల్లో సెలవలైపోతాయి, ఇప్పుడీ అవాంతరం ఏంటాని మళ్లీ వెళ్లి డ్యూటీలో జాయిన్ అవ్వాలి. ఇక్కడ చూస్తే మామగారు మళ్లీ అస్వస్తత పాలయ్యారని వాళ్లకు అలజడి మొదలైంది.

అందరికీ ఆదుర్దాగానే వున్నా, సీతమ్మ ఆయనకు చేస్తున్న సేవ చూసి పిల్లలూ కోడళ్లూ ఆయన తీసుకున్న నిర్ణయం సరియైనదేనన్న ఆలోచనకొచ్చారు.

ఊరెళ్లేలోపు తండ్రిని కొన్ని విషయాలు అడిగి అనుమానం తీర్చుకోవాలనుకున్న విశాలాక్షి ఆయన
పరిస్థితి చూసి నిలువునా నీరైపోయింది. ఆ రాత్రి భర్తతో అంది.

"అన్నయ్యలు రెండ్రోజులు వుంటారట. వదినలు వెళ్లిపోతున్నారు. సెలవులు లేవని. అదరున్నప్పుడే ఈ ఆస్తిలో మనకేమయినా నాన్న ఇస్తాడేమో కనుక్కుంటే బావుంటుంది కదండీ?"

"ఆ...కొత్తమ్మ వస్తోందిగా! ఇస్తాడు మనకు చిప్ప. "వెటకారంగా అన్నాడు పరాంకుశం. తన తల్లి నగలు ముప్ఫయి తులాల దాకా వున్నాయి. వాటిని గురించి వదినలని ఎప్పుడు అడగాలనుకున్నా వీలుకాలేదు. అందులో తన వాటా ఎంతో అని లెక్కలు వేసుకునేది విశాలాక్షి. ఇప్పుడు సీతమ్మకిస్తాడా! ఏమో తన భర్త అన్నట్టు కొత్త మోజు..ఛీ...ఛీ...ఏమాలోచిస్తున్నది తను? డెబ్బయి ఏళ్లు పై బడిన తండ్రి పెళ్లి చేసుకునేది ఆసరా కోసం మాత్రమేనని తెలియదా! తల్లిని ఎంత మంచిగా చూసుకునేవాడు తండ్రి! కాలు కందకుండా పెంచాడు తమని. అవన్నీ మరిచిపోయి ఇప్పుడూ పెళ్లీ గిళ్లీ అంటున్నాడంటే అసలు సీతమ్మ ననాలి. ద్వంద మనసుతో ఆవేశంగా తండ్రి గదిలోకి వెళబోయి, గది లోంచి మాటలు వినిపిస్తోంటే బయటే ఆగిపోయింది విశాలాక్షి.

నీకు తెలియదు సీతమ్మా ఆ నగలు నా యిష్టపూర్తిగానే ఇస్తున్నాను నీకు. అవి నా భార్య నగలు నన్ను రెండు సార్లు ప్రాణాపాయాన్నించి కాపాడావు. నాకు సేవ చేసావు కనుక నీకే అవి తీసుకునే అర్హత వుంది. ఎవరడిగినా నేను సమాధానం చెప్పగలను. నా ఆస్తి తమ పిల్లల పేరు మీద రాయమని ఇప్పుడే నా కొడుకులు చెప్పిపోయారు. అంతే తప్ప నా మీద నా ఆరోగ్యం మ్మీద ప్రేమ లేదు."

"లేదండి పంతులుగారు ఆడపిల్లలకు తల్లి సంపద మీద ఆశవుంటుంది. అందునా చనిపోయిన అమ్మను గురించి ఆలోచించి ఆడపిల్ల దుఃఖిస్తుంది. నేనీ నగల కోసం ఆశపడి రాలేదు. ఆ సంగతి మీకూ తెలుసు. వాటి మీద నాకెలాంటి భ్రమా లేదు. ముసలి తనంలో నాకొక అండకోసం మీ పంచన చేరానే తప్ప ఈ సొత్తుకు భ్రమించి కాదు. "హఠాత్తుగా తలుపులు తెర్చుకుని బైటకొచ్చింది సీతమ్మ. విశాలాక్షిని చూసి ఒక్క క్షణం తెల్లబోయినా వెంటనే తేరుకుని ఆమె చెయ్యి అందుకుని దేముడి గదిలోకి తీసుకుపోయింది. అక్కడ తల్లి నగలపెట్టె!

అమ్మా ఈ నగలు నువ్వు పెట్టుకుని సంతోషంగా నీ యింటికి వెళ్లు ఆ నగలు అన్నీ ఉన్నాయో లేదో చూసుకో! వీటికోసమే సాంబడు మీ నాన్నగారిని కొట్టాడు మంచంలో వుండగా...ఇన్నాళ్లూ నేను వాటిని దాచాను "అంటూ నగలపెట్టెని ఆమె చేతిలో పెట్టింది సీతమ్మ. విశాలాక్షిని తనో కొండముందు నిలబడి వున్నట్టు అన్పించిందో క్షణం. తనకూ తండ్రికీ ఈ నగల సంబంధమేనా వున్నది? భార్యలేక పెద్ద వయసులో అనారోగ్యం పాలైన వ్యక్తిని గురించి ఎంత నీచంగా ఆలోచించింది? దుఃఖం గొంతులో సుళ్లు తిరుగుతుంటే సీతమ్మ కళ్లల్లోకి చూసింది తన తల్లి జాడలకోసం!